క్లుప్తంగా

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

బూర్గంపాడు: గత ప్రభుత్వం మాదిరే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, వాటిని తిప్పికొట్టేందుకు ప్రజలను జాగృతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సారపాకలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయటంలో విఫలమైందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, బయ్యా రాము, పాపినేని సరోజని, ఎస్కే అబీదా పాండవుల రామనాథం, గుంటక కృష్ణ పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా సతీష్

బూర్గంపాడు: టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ జిల్లా కన్వీనర్‌గా బూర్గంపాడుకు చెందిన న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భజన సతీష్‌ను నియమించారు. టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్, పొన్నం అశోక్‌గౌడ్ ఇందుకు సంబంధించిన నియామకపు పత్రాలను మంగళవారం విడుదల చేశారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మంగళవారం భజన సతీష్ నియామకపు పత్రాలను తీసుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, చల్లా వెంకటనారాయణ తదితరులు అభినందించారు.

నాయకపోడు కులాన్ని నమోదు చేయండి

దమ్మపేట: కులగణనలో షెడ్యూల్డు తెగల (ఎస్టీ) కులానికి సంబంధించిన ఉపకులం జాబితాలో నాయకపోడు కులాన్ని నమోదు చేయాలని ఆదివాసీ నాయకపోడు సంఘం నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆదివాసీ నాయకపోడు సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య, ఉపాధ్యాక్షుడు పూసి గోవర్ధన్, భోగి వీరాస్వామి, శివశంకర ప్రసాద్, తాళ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

రికవరీ చేయాలి

మణుగూరుటౌన్: అనుమతి లేకుండా జీతం చిట్టీలో గుడి పేరిట కోత పెట్టిన యూనియన్ చందాను రికవరీ చేయాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అక్టోబర్ నెలలో ఒక్కొక్కరికి రూ.500 చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ 1835 పేరుతో రికవరీ చేసినట్లు ఐఎన్‌టీయూసీ యూనియన్ దృష్టికి వచ్చిందని దీనిపై సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సంస్థ సీఎండీ, డైరెక్టర్‌తో మాట్లాడారన్నారు. పై అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా కోతలు పెట్టినట్లు తెలిసిందని, సీఎండీ, డైరెక్టర్(పా)కు తెలియకుండా ఎందుకు కోతలు పెడుతున్నారని ప్రశ్నించారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి

బూర్గంపాడు: కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.సారపాకలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ మండల 13వ మహాసభలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ మహాసభల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కడారు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, రెడ్డి అరుణ, ముువ్వా వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాస్, పాండవుల బిక్షం,మల్సూర్,వీరమల్ల శివ, సింగమనని ప్రసాద్, బర్ల వెంకటేశ్వర్లు, ఆకుల పద్మ పాల్గొన్నారు.

ఆశయ సాధనకు పోరాడాలి

బూర్గంపాడు: అమరవీరుల ఆశయసాధనకు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గొని నగేష్ అన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు తెలుగు రాష్ట్రాల కమిటీల పిలుపులో భాగంగా అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగా మంగళవారం చింతల లక్ష్మీనగర్ గ్రామంలో అమరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దగొని ఆదిలక్ష్మి, సున్నం భూలక్ష్మి, డి.పున్నంచంద్, వైఎస్ రెడ్డి, రాధ, రాపర్తి లక్ష్మి, వినోద పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలే నివాళి

భద్రాచలంఅర్బన్: ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు నిర్మించడమే అమరజీవి బత్తుల భీష్మారావుకు తామిచ్చే ఘన నివాళి అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బత్తుల భీష్మారావు 39వ వర్ధంతి సభ మంగళవారం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన భద్రాచలం సీపీఎం కార్యాలయం వద్ద జరిగింది. భీష్మారావు చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. వై.వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, జ్యోతి, నకిరికంటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి

నాగులచవితి సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో మంగళవారం పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునే లేచి ప్రసాదాలు తయారు చేసి పుట్ట దగ్గరకు కుటుంబసమేతంగా వెళ్లారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలను నిర్వహించి పుట్టలో పాలు పోశారు. నాగేంద్రునికి ఆవు పాలు, నువ్వుల ప్రసాదం, సలివిడి, కోడిగుడ్లు వంటి నైవేద్యం సమర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


భద్రాచలంటౌన్: పుట్ట వద్ద నాగేంద్రుడికి పూజలు చేస్తున్న భక్తులు


దుమ్ముగూడెం: పుట్ట దగ్గర పూజలు నిర్వహిస్తున్న ప్రజలు


అశ్వారావుపేటరూరల్: పుట్ట వద్ద మహిళల పూజలు..


అన్నపురెడ్డిపల్లి : శివాలయంలో పూజలు చేస్తున్న మహిళలు


చంద్రుగొండ: నాగదేవతకు పుట్టలో పాలుపోసి పూజలు చేస్తున్న మహిళలు


అశ్వాపురం: పుట్టలో పాలు పోస్తున్న మాజీ ఎంపీపీ సుజాత, మహిళలు


కరకగూడెం: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు


మణుగూరురూరల్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు

'చెకుముకి' వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ


మణుగూరురూరల్: చెకుముకి పోటీల గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ స్వర్ణజ్యోతి

మణుగూరురూరల్: మండల కేంద్రంలోని మణుగూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించేబోయే చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికలను మండల విద్యాశాఖాధికారి జి.స్వర్ణజ్యోతి మంగవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన నాలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయిలో, 28న జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు, డిసెంబర్ 14,15,16 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జనవిజ్ఞానవేదిక మండల కన్వీనర్, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరాహుస్సేన్, ప్రధానోపాధ్యాయులు శ్రీలత, యశోద, ఉపాధ్యాయులు తోట విజయలక్ష్మి, ఐలయ్య, త్రినాథ్, సత్యాదేవి, నర్సింగరావు, స్వరూప రాణి, కోరెం శ్రీనివాసరావు, రామకృష్ణ, సింగ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ 'చెకుముకి సైన్స్'సంబరాల పోస్టర్లను ఉపాధ్యాయులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా 8,9,10వ తరగతుల విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయిలో ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ గడ్డం మంజులా ఉపాధ్యాయ బృందం ఎస్.నాగేశ్వరరావు, టి.సుజాత, జే.స్రవంతి, టి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై పోరాటాలు గ్యారెంటీ

అశ్వారావుపేటరూరల్: ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో విఫలమైన అధికార పార్టీపై గ్యారెంటీగా పోరాటాలు చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి, మూడొంద రోజులు అయినా అమలు చేయడం లేదన్నారు. సమావేశంలో నాయకులు గడ్డం సత్యనారాయణ, ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, పిట్టల అర్జున్, బీ చిరంజీవి, ముళ్లగిరి గంగరాజు, సోడెం ప్రసాద్, మడకం గోవింద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, సీతారామయ్య, కుంజా మురళి, ఏసు, తగరం నిర్మల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

పశు వైద్య శిబిరం ఏర్పాటు


పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

దమ్మపేట: ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని మల్లారం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు పశు వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. శిబిరంలో వైద్యురాలు తేజరాణి ఆధ్వర్యంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పశువులకు వైద్యం చేశారు. గేదెలు, ఆవులు, మేకలకు రోగ నిరోధక టీకాలను వేయించారు. వైద్యురాలు తేజరాణి మాట్లాడుతూ.. పశు పోషణ, అధిక పాల దిగుబడి కోసం పాటించాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ.. పంటల సాగుకు అనుబంధంగా పశుపోషణను చేపడితే లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ రాంప్రసాద్, రెడ్డి ప్రియ, శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన సీపీఐ పోరాటం

మణుగూరురూరల్: గిరిజన, బడుగు, బలహీన, పేద ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9న పాల్వంచలో జరిగే గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సభలో పార్టీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.లక్ష్మీనారాయణ, పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, నాయకులు వజ్జా వెంకటేశ్వర్లు, బాడిశ సతీష్, కె.సత్యనారాయణ, కె.సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

గిరిజన సమైక్య మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ నూతన అధ్యక్షుడిగా బాడిశ సతీష్, కార్యదర్శిగా వజ్జా వెంకటేశ్వర్లు, సహాయకార్యదర్శులుగా కణితి సత్యనారాయణ, కురసం సత్యం, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన ప్రసాద్, పర్శిక రామారావు, కోశాధికారిగా సోడే సాయి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పొడెం దేవతో పాటు 11మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.


సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నాయకుడు అయోధ్య

నేడు విద్యుత్ కోత

భద్రాచలంఅర్బన్: పాల్వంచ నుంచి ఎటపాక విద్యుత్‌స్టేషన్‌కు వచ్చే 132 కేవీఏ విద్యుత్ లైన్‌లో మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో భద్రాచలం డివిజన్ డీఈ కె.జీవన్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్న నేపథ్యంలో వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

11న అప్రెంటీస్ మేళా

మణుగూరురూరల్: మండలంలోని మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అప్రెంటీస్‌మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీల సహకారంతో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఐటీఐ పూర్తి చేసిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్

ములకలపల్లి: టీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు గుంట్రు కృష్ణపై సస్పెన్షన్ వేటు వేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణ ఇటీవల కాంగ్రెస్ పార్టీకి టచ్‌లో ఉంటూ, టీఆర్ఎస్ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కృష్ణను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు స్పష్టం చేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

అశ్వారావుపేటరూరల్: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం మండలంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు తెలిపారు. తొలుత అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మార్చురీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆతర్వాత వినాయకపురం, పాకలగూడెం, గుండిమడుగు, కావడిగుండ్ల, చెన్నాపురం, నారాయణపురం, గోపన్నగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు నిర్మాణం పూర్తయిన రహదారులను ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎంఈఓకు సన్మానం

కరకగూడెం: ఇటీవల మండల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం మజులను మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మండల మెడికల్ జేఏసీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్, హెచ్ఈఓ పోలెబోయిన కృష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

గుండాల: ఆళ్లపల్లి మండల కేంద్రంలో టీపీటీఎఫ్ మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బానోత్ భోజ్యా, ప్రధాన కార్యాదర్శిగా ఈసం ముత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా నాయకులు రామాచారి, జోగ రాంబాబు, బాలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కుమార్ రాజ, నాగమణి, రామకృష్ణ, , కార్యదర్శులుగా రామయ్య, నెహ్రూ, భద్రు, రవి,జిల్లా కౌన్సిలర్లుగా భద్రమ్మ, బిక్షమయ్య, లాలయ్య, శ్రీను, నాగేశ్వరావు, నీలావతిలను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చాట్ల శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కరకగూడెం: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర దక్కుతుందని కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని భట్టుపల్లి,చిరుమళ్ల,సమత్ భట్టుపల్లి,భర్లగూడెం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,320, గ్రేడ్-బీ రకానికి రూ.2,300 మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం స్టాఫ్ అసిస్టెంట్ చందా కాంతారావు, సొసైటీ డైరెక్టర్ రావుల కనకయ్య, ఏఈఓలు ప్రశాంత్, అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చర్ల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సహకార సంఘ ముఖ్య కార్యదర్శి సయ్యద్ జిలానీ ప్రారంభించారు. సహకార సంఘం పరిధిలోని చర్ల, దోశిళ్లపల్లి, ఉప్పరిగూడెం, కొయ్యూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ప్రారంభించారు. మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను తమ కల్లాల్లోనే ఆరబెట్టి తేమశాతం 17 వచ్చిన తరువాత కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.


కరకగూడెం: భట్టుపల్లిలో ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కార్మికుల వేతనాలు చెల్లించాలి

గుండాల: గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులు వేతనాలు చెల్లించాలని ఆళ్లపల్లి మండలం నడిమిగూడెం, రాఘవాపురం పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆళ్లపల్లి మండలంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్మికులు రాజన్న, నర్సయ్య, సందీప్, పాపమ్మలు మాట్లాడుతూ.. జిల్లా అధికారులు స్పందించి ఇప్పటికైనా వేతనాలు చెల్లించాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో కొమరం వెంకన్న, కీసర ఎడ్లయ్య, సువార్త, అనసూర్య, నారాయణ పాల్గొన్నారు.

సమాన హక్కులు సాధించాలి

అశ్వారావుపేటరూరల్: కార్మిక, కర్షక, కష్టజీవులు, స్త్రీలకు సమాన హక్కులు సాధించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ మాస్‌లైన్-ప్రజాపంథా జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో చింతా ముత్తయ్య(పుల్లన్న) స్తూపం వద్ద జెండా ఆవిష్కరించి, అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగినపల్లి ప్రభాకర్, గొంది లక్ష్మణ్‌రావు, కంగాల వెంకటేష్, బాడిస లక్ష్మణ్‌రావు, కొమరం చిన్న లక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై చైతన్యం కల్పించండి


కరకగూడెం: ఆశ కార్యకర్తలకు రికార్డులు అందజేస్తున్న వైద్యాధికారి మధు

కరకగూడెం: గ్రామీణులను ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు నిరంతరం చైతన్యం కల్పించాలని కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కారం మధు సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక ఆరోగ్యం కేంద్రంలో 'ఆశాడే'ను పురస్కరించుకుని మండలంలోని ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి చిన్న పిల్లల, గర్భిణుల సంరక్షణతో పాటు సీజనల్ వ్యాధులపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఆశ కార్యకర్తలకు దినచర్య రికార్డులను అందజేశారు. ఈ సమావేశంలో హెచ్ఈఓ పోలెబోయిన కృష్ణయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీ పీరియడ్ కేటాయించాలి

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు విద్యార్థులకు లైబ్రరీ పీరియడ్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని స్థానిక ఎంఈఓ ప్రసాదరావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని జమ్మిగూడెం, కేసప్పగూడెం, పేరాయిగూడెం గ్రామాల్లోని పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు జి.రాము, హరినాథ్, గిరిబాబు, రేష్మ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామచంద్రస్వామి ఆలయం నిర్మాణానికి భారజల కర్మాగారంలో టెక్నిషియన్‌గా విధులు నిర్వహిస్తున్న పాము శ్రీకాంత్ విరాళం అందించారు. రూ.28,348లను మంగళవారం ఆలయ కమిటీ వారికి అందజేశారు. శ్రీకాంత్‌ను ఆలయ కమిటీ వారు అభినందించారు.

నిజాయితీ చాటుకున్న యువకుడు

భద్రాచలంఅర్బన్: దొరికిన ఫోన్‌ను అప్పగించి ఓ యువకుడు నిజాయితీని చాటుకున్నాడు. కార్తీక మాసం సందర్భంగా మంగళవారం భద్రాచలం గోదావరి నదిలో పుణ్యస్నానాన్ని ఆచరించేందుకుగాను ఓ యువతి తన మొబైల్ ఫోన్‌ను గోదావరి ఒడ్డున పెట్టి మరిచిపోయి ఇంటికి వెళ్లి పోయింది. అనంతరం తన ఫోన్ కోసం వెతుకులాడుతూ తన నంబర్‌కి ఫోన్ చేయగా గత ఈతగాడు ప్రసాద్ ఫోన్ ఎత్తి ఇలా తనకు గోదావరి ఒడ్డున ఫోన్ దొరికిన విషయాన్ని తెలియజేశాడు. ఈ క్రమంలో టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి చేతుల మీదగా మొబైల్ ఫోన్‌ను సదరు యువతికి అందజేశారు. కాగా ఫోన్‌ను గోదావరి ఒడ్డున పోగొట్టుకున్న యువతి భద్రాచలం పట్టణంలోని లంబాడా కాలనీకి చెందిన యువతిగా ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు.

కోహ్లి జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం: మండల పరిధిలోని ములకపాడు హాస్పిటల్ క్రీడామైదానంలో ఇండియన్ క్రికెటర్ విరాట్ కోహ్లి జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం యువత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం యువత సభ్యులు ముత్యలరావు(ఓలే), కెల్లా పండు, చిరు, నవీన్, సుమన్, గౌరి, హేమంత్ స్వామి, హరి, సమీర్, శ్రీరామ్, అప్పారావ్, ఇర్పా రాజు, కిషోర్, బైరెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి తీసుకెళ్లొద్దు


వ్యవసాయ కూలీలతో మాట్లాడుతున్న ఎస్ఐ స్వప్న


చంద్రుగొండ: ఆటోల్లో అధిక ప్రయాణికులను ఎక్కించే ఆటోడ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గంజి స్వప్న హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంత్రం ప్రమాదాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని పక్షంలో పెనుప్రమాదాలు, ప్రాణనష్ట జరిగే ప్రమాదముందని వ్యవసాయ మహిళా కూలీలకు హెచ్చరించారు. అధికమంది కూలీలతో ప్రయాణించే ఆటోలపై జరిమానాలు విధిస్తామని అవసరమైతే కేసులు నమోదు చేస్తామని ఆమె ఆటోడైవర్లకు హెచ్చరించారు.

ముగిసిన సభ్యత్వ నమోదు

గుండాల: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేపట్టిన తెలంగాణ జనసమితి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు, మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్‌లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్ ఆదేశాల మేరకు ప్రతీ నియోజక వర్గంలో 500 క్రియాశీల సభ్యత్వాలు, 1500 ప్రాథమిక సభ్యత్వాలు అయ్యాయని తెలిపారు.

సమస్యలపై పెన్షనర్ల ధర్నా

భద్రాచలంటౌన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్టీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్టీఓ సుభద్రకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ కుబేరులో పెండింగులో ఉన్న అన్ని రకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ రిపోర్టును తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూటేషన్‌ను కోర్టుకు పోయిన వారికే కాకుండా జనరలైజ్ చేసి కోర్టుకు పోని వారికి కూడా వర్తింపచేయాలన్నారు. కమ్యూటేషన్ వాల్యు ఆఫ్ పెన్షన్‌ని 15 సంవత్సరాలు కాకుండా 12 సంవత్సరాలకు రీస్టోర్ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కేఎస్ఎల్‌వీ ప్రసాద్, చల్లగుల్ల నాగేశ్వరరావు, డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, విజయ్, సుబ్బయ్య చౌదరి, రాజబాబు, సుబ్రహ్మణ్యం, టీవీ చలం, వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఎస్టీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు